
సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం । 5 । నవంబర్ । 2024



చీనీ టన్ను రూ.30 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.30 వేలు, కనిష్టంగా రూ.12 వేలు, సరాసరిన రూ.22 వేల ప్రకారం ధర పలికాయి.



కిలో టమాట రూ.30

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్టంగా రూ.30, కనిష్టంగా రూ.10, సరాసరిన రూ.20 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
34.8°/ 19.9°

జిల్లాలో సోమవారం పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో ఈశాన్యం దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

విధుల్లో నిర్లిప్తత వీడాలి

- నేరసమీక్షలో రాష్ట్ర హోం మంత్రి అనిత



నేర సమీక్షలో పాల్గొన్న హోం మంత్రి అనిత, చిత్రంలో డీఐజీ డాక్టర్ షిమోషి, ఎస్పీ రత్న

అనంతపురం: సమాజంలో యూనిఫాం ఉద్యోగాలు చాలా ఉన్నా పోలీసు ఉద్యోగానికి చాలా గౌరవం ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనంతపురం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం రాత్రి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల శాంతిభద్రతలపై ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హోం మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాధ్యత గల డిపార్ట్‌మెంట్‌లో ఉన్నామన్నారు. పోలీసులు ఉన్నారనే నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా వారి దైనందిన కార్యకలాపాలలో ఉంటున్నారన్నారు. నక్సలిజాన్ని పూర్తిగా అణచివేసిన చరిత్ర రాష్ట్ర పోలీసు శాఖకు ఉందన్నారు. ఇలాంటి మహోన్నతమైన పోలీసులకు చిన్న చిన్న ఘటనలతో మచ్చ రాకూడదన్నారు. అప్రమత్తంగా పని చేయాలని, ముందస్తు చర్యలతో నేరాల నియంత్రణ చేయాలని, కరుడుగట్టిన నేరస్తులు, రౌడీషీటర్లు, చెడునడత కలిగిన వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లిప్తత వద్దన్నారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కీలక పాత్ర వహించే సీసీ కెమెరాలు అవసరమైనవన్నీ అందజేస్తామన్నారు. టెక్నాలజీని బాగా వాడి..నేరాల కట్టడి, ఛేదింపులో వినియోగించాలన్నారు. మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, హత్యలు ఆత్మహత్యలు ప్రేరేపించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. వారు మళ్లీ నేరం చేయాలంటే భయపడే విధంగా పనిచేయాలన్నారు. గంజాయి నియంత్రణ పక్కాగా జరగాలన్నారు. విధులలో మంచి సేవలు అందించిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు.

చిలమత్తూరు తరహా ఘటన పునరావృతం కాకూడదు..

చిలమత్తూరు గ్యాంగ్ రేప్ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని లా అండ్ ఆర్డర్ ఐజీ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. పదేపదే నేరాలకు పాల్పడే నిందితులపై లోతైన నిఘా కొనసాగాలన్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఈ ఏడాది జరిగిన నేరాలు, రోడ్డు ప్రమాదాలు, పోలీసులు తీసుకున్న చర్యలు, సేవల గురించి ఇరు జిల్లాల ఎస్పీలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అనంతపురం రేంజ్ డీఐజీ డాక్టర్ షిమోషి, అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న తదితరులు పాల్గొన్నారు.

హరోంహర



అలంకరణలో ముదిగుబ్బ భవానీ శంకరుడు



తాడిమర్రి శివాలయంలో మహిళల పూజలు

కార్తీకం.. తొలి సోమవారం సందర్భంగా జిల్లాలోని శైవక్షేత్రాలన్నీ ఓంకారనాదంతో ప్రతిధ్వనించాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట బారులు తీరిన భక్తులు మహాశివునికి అభిషేకాలు చేశారు. పలుచోట్ల కుంకుమార్చన, రుద్రాభిషేకాలు, శాస్త్రోక్తంగా జరిగాయి. సాయంత్రం వేళ మహిళలు కార్తీక దీపాలు వెలిగించడంతో జిల్లాలోని వివిధ పట్టణాలు దేదీప్యమానంగా కాంతులీనాయి.

– సాక్షి బృందం, శ్రీసత్యసాయి జిల్లా



హిందూపురం శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



హిందూపురం త్యాగరాజనగర్ దేవాలయంలో పూజలు



అలంకరణలో మడకశిర చంద్రమౌళీశ్వరుడు

- గుంతకల్లు పట్టణానికి చెందిన మహమ్మద్ నూర్ రెండు రోజుల క్రితం అనంతపురం నగరంలోని ఓ న్యూరో ఫిజీషియన్ దగ్గరకు వచ్చారు. పరీక్షించిన డాక్టర్ మందులు రాసిచ్చారు. ఆయన రాసిన మందులన్నీ బ్రాండెడ్‌వే. వాటిని కొనేందుకు మహమ్మద్ నూర్ సుమారు రూ.3 వేలు ఖర్చు చేసుకున్నారు. అవే మందులు జనరిక్‌లో అయితే రూ.950 మాత్రమే.

- అనంతపురం నగరానికి చెందిన దేవానంద్ గుండెజబ్బుతో బాధపడుతున్నారు. ప్రతినెలా మందుల కోసం రూ.5 వేలు ఖర్చు చేసుకుంటున్నారు. డాక్టర్లు బ్రాండెడ్ మందులే రాస్తుండటంతో ఆ మేర ఖర్చవుతోంది. అయితే, అవే మందులు జనరిక్‌లో కేవలం రూ.1,350 విలువ చేస్తుండటం గమనార్హం. ఈ లెక్కన దేవానంద్ ప్రతి నెలా రూ.3,650 నష్టపోతున్నారు.



ఏ మాత్రం దయచూపక..

బ్రాండెడ్ 'మాయ'

- జనరిక్ మందులు రాయని డాక్టర్లు
- భారీగా నష్టపోతున్న మధుమేహం, బీపీ, క్యాన్సర్ రోగులు
- ఏటా రూ. వందల కోట్ల భారం
- కమీషన్ల కోసం రోగులపై భారం మోపుతున్న వైద్యులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివరాలు..

డాక్టర్లు	2,000 వరకూ
ఆర్‌ఎంపీలు	3,000 పైనే
మందుల షాపులు	2,200
రోజుకు అమ్మకాలు	రూ.2 కోట్లు పైనే
ఇందులో బ్రాండెడ్ మందులు	95 శాతం
జనరిక్ మందుల అమ్మకాలు	5 శాతానికి లోపే

సాక్షి ప్రతినిధి, అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో మందుల వినియోగంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. సామాన్య రోగుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ వ్యయమయ్యే మందులు అందించాల్సిన డాక్టర్లు బ్రాండెడ్ మందుల వైపు మొగ్గు చూపేలా చేస్తున్నారు. ఏ గ్రామంలో మందుల షాపునకు వెళ్లినా బ్రాండెడ్ మందులే దర్శనం ఇస్తున్నాయి. పారాసిటమాల్ 50 పైసలకు వస్తుండగా, దీన్ని కాదని డోలో 650 మాత్రను రూ. 5కు అంటగడుతున్న పరిస్థితి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మినహా ఎక్కడా జనరిక్ మందులు అమ్ముతున్న పరిస్థితులు లేవు. ప్రధానంగా మధుమేహం, బీపీ, క్యాన్సర్ తదితర జీవనశైలి జబ్బుల బాధితులు బ్రాండెడ్ మందుల ధరల కారణంగా భారీగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది.

దాక్టర్లే పక్కదారి పట్టిస్తూ..

ఉమ్మడి జిల్లాలో రమారమి ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి 2 వేల మంది వరకూ డాక్టర్లు ఉన్నారు. వీళ్లుకాక మరో 3 వేల మంది వరకూ ఆర్‌ఎంపీలు సేవలు అందిస్తున్నారు. వీళ్లలో ఏ ఒక్కరూ జనరిక్ మందులు రాయడం లేదు. వాస్తవానికి కొన్ని మందుల ధరల్లో జనరిక్‌కూ, బ్రాండెడ్‌కూ 100 శాతం కూడా వ్యత్యాసం ఉంటుంది. అయితే, డాక్టరు చెప్పాడు కదా జనరిక్ మందులు వాడితే జబ్బు తగ్గుతుందో లేదోనన్న అనుమానంతో రోగులు కూడా బ్రాండెడ్ మందులే కొనుగోలు చేస్తున్నారు. వాస్తవానికి రెండు రకాల మందులూ ఒకేలా పనిచేస్తాయనే విషయాన్ని రోగులకు తెలియజేయాల్సిన బాధ్యత డాక్టర్లదే. కానీ వారు కమీషన్లకు ఆశ పడి బ్రాండెడ్ మందులనే రాస్తూ సామాన్యులపై ఆర్థిక భారం మోపుతున్నారు. ఏటా కోట్లాది రూపాయలను బాధితులు నష్టపోతున్నారు.

బ్రాండెడ్, జనరిక్ తేడా ఇదీ..

బ్రాండెడ్ అంటే ఒక కంపెనీ కొత్త మందును కనుక్కుని దానికి క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, దాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు తమ కంపెనీ పేరు మీద బ్రాండెడ్ మెడిసిన్‌గా ముద్ర వేసుకుంటారు. ఈ మందుపై ఆ కంపెనీకి 10 సంవత్సరాల పేటెంట్ ఉంటుంది. పేటెంటు పొందిన బ్రాండెడ్ కంపెనీ మందులకు 10 ఏళ్ల వరకే హక్కు. ఆ తర్వాత ఆ మందును ఎవరైనా తయారు చేసుకోవచ్చు. అలా తయారు చేసిన వాటిని జనరిక్ మందులు అంటారు. బ్రాండ్ ఇమేజ్ అవసరం లేదు కాబట్టి తయారీ వ్యయం తక్కువ. డ్రగ్స్ కాంబినేషన్ అదే ఉంటుంది. తయారీలో తేడా లేకున్నా ధరలో మాత్రం భారీ తేడా ఉంటుంది.

జనరిక్, బ్రాండెడ్ కొన్ని మందుల రేట్లలో తేడా ఇలా..

మందు	మాత్రల సంఖ్య	బ్రాండెడ్‌ధర	జనరిక్ ధర
సిఫిగ్జిమ్(200 ఎంజీ)	100	రూ.1,250	రూ.450
సిట్రిజన్ (10 ఎంజీ)	100	రూ.260	రూ.20
మల్టీవిటమిన్	100	రూ.1000	రూ.300
పారాసిటమాల్(500 ఎంజీ)	100	రూ.130	రూ.30
మెట్‌ఫార్మిన(150 ఎంజీ)	100	రూ.200	రూ.30
డోసిటాక్సిల్ (ఇంజక్షన్)	120 ఎంఎల్	రూ.80 వేలు	రూ.8 వేలు

అధికారుల తీరు మారాలి

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్



జిల్లా అభివృద్ధి సమీక్షలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రశాంతి నిలయం: ''కొందరు జిల్లా అధికారులకు వారి శాఖల్లో జరిగే కార్యక్రమాల గురించి కూడా తెలియడం లేదు. ఈ పద్ధతి మారాలి. వెంటనే అధికారులు తమ తీరు మార్చుకోవాలి. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి'' అని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఐదు నెలల్లో జరిగిన అభివృద్ధి, భవిష్యత్తులో జిల్లా అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వారి పరిధిలో జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ, జిల్లాను అన్ని రంగాల్లో అగ్రభాగంలో నిలిపేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టి కృషితో పని చేయాలన్నారు. 2014 – 2019 మధ్యకాలంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మీడియాతోనూ మంత్రి మాట్లాడారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోనే 2.30 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ అయ్యాయని, ఇందులో 1.15 లక్షల ఎకరాలు అక్రమంగా ఫ్రీ హోల్డ్ జరిగినట్లు తేలిందన్నారు. దీనిపై కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టిడ్కో ఇళ్ల సమస్య ఉందని, పరిష్కరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి కోరారు. మడకశిర నియోజకవర్గంలో విద్యుత్ లోవోల్టేజ్ సమస్య వేధిస్తోందని ఎమ్మెల్యే రాజు ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో మంత్రులు సత్యకుమార్, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి, కందికుంట, పరిటాల సునీత, ఎంఎస్ రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం



బాలాజీరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉషశ్రీచరణ్

- న్యాయపరంగా పోరాటం చేసి తీరుతాం
- మంత్రి సవిత మాటలునమ్మి ఏకపక్షంగా పనిచేస్తే ఇబ్బంది పడతారు
- అధికారులను హెచ్చరించిన ఉషశ్రీచరణ్
- వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త బాలాజీరెడ్డి కుటుంబానికి పరామర్శ

పరిగి(రొద్దం): ''రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తోంది. అమాయకులపై పోలీసులను ఉసిగొల్పి భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇది ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రమూ పనికిరాదు. మంత్రి సవిత మాటలు విని అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని వారు గుర్తించాలి. మరోసారి వైఎస్సార్ సీపీ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం. న్యాయపరంగా పోరాటం చేసి అధికారులకు బుద్ధి చెబుతాం'' అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. రొద్దం మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్త బాలాజీరెడ్డిని రెండు రోజుల క్రితం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయగా, విషయం తెలిసిన వెంటనే ఉషశ్రీ చరణ్ పోలీసు అధికారులతో మాట్లాడి విడిపించారు. సోమవారం బాలాజీరెడ్డి ఇంటికి వెళ్లి ఆయనతో పాటూ కుటుంబసభ్యులను పరామర్శించారు. 'అధైర్య పడకండి.. పార్టీ మీకు ఉండగా ఉంటుంది. జిల్లాలో మేమంతా ఉన్నాం' అంటూ భరోసా ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మంత్రి సవిత అరాచకాలు అన్నీఇన్నీ కావన్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాతో పాటూ ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో వాటాలు తీసుకుని స్వార్థపూరిత రాజకీయాలను చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే కర్ణాటకకు అక్రమంగా తరలుతున్న ఇసుక గురించి నాగిరెడ్డిపల్లికి చెందిన బాలాజీరెడ్డి సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారని, దీన్ని సహించలేని మంత్రి సవిత ఆయనపై పోలీసులను ఉసిగొల్పారన్నారు. మంత్రి ఆదేశాలతో అర్ధరాత్రి బాలాజీరెడ్డి ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయన కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా బాలాజీరెడ్డిని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. అధికారబలంతో ఇష్టమొచ్చినట్లు పాలన సాగిస్తే ప్రజలు హర్షించరని, తగిన సమయంలో తప్పక బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఇంకోసారి వైఎస్సార్‌సీపీ శ్రేణుల జోలికొస్తే ఉపేక్షించబోమని, చట్టపరంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, నాయకులు ఎస్. నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిలకల రవి, విజయభాస్కర్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యానికి పవన్ వ్యాఖ్యలే నిదర్శనం

రొద్దం: రాష్ట్ర హోం మంత్రి అనితను ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా నిలిచాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. సోమవారం రొద్దం మండల పర్యటనకు వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు నెలలుగా పాలన స్తంభించిందన్నారు. ప్రతి రోజూ మహిళలు, చిన్నపిల్లలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఇదే విషయాన్ని కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన పవన్ కళ్యాణ్ అంగీకరించారన్నారు. వైఎస్సార్‌సీపీ సైతం మొదట్నుంచీ ఇదే చెబుతోందన్నారు. రాష్ట్రంలో మహిళలకు పూర్తిగా భద్రత కొరవడిందని, నేరస్తులను శిక్షించడంలో ప్రభుత్వం ఎందుకు వెనకంజ వేస్తోందని ప్రశ్నించారు. నిర్ణయం తీసుకోవాల్సిన కూటమి పెద్దలు అధికారులపై నెపం వేయడం తగదన్నారు. నేరస్తులను శిక్షించడంలో ఏ కులం, ఏ మతం అడ్డొచ్చిందని ప్రశ్నించారు. ఐదు నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగించలేకపోయిందన్నారు. దిశ పోలీస్‌స్టేషన్లను పునరుద్ధరించి..దిశ చట్టాన్ని కొనసాగించాలని వైఎస్సార్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి సర్కార్ అవలంబిస్తున్న తీరుపై అనతికాలంలోనే ప్రజలు మండిపడుతున్నారన్నారు. కనీస హామీలను నెరవేర్చలేని ప్రభుత్వం పాలన కొనసాగించే నైతికతను కోల్పోయిందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఇందులో భాగంగానే వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఉషశ్రీ చరణ్ మండిపడ్డారు.

మేమంటే లెక్కేలేదు

- ఇన్‌చార్జ్ మంత్రి అనగాని ముందుకు కూటమి నేతల పంచాయితీ
- తమను గుర్తించడం లేదని బీజేపీ నేతల ఆవేదన
- వేదికలపైకి పిలవలేదని జనసేన కార్యకర్తల ఆందోళన
- ధర్మవరంలో తమను విస్మరిస్తున్నారని పరిటాల శ్రీరామ్ ఆక్రోశం
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ముందే నేతల మాటల యుద్ధం

సాక్షి, పుట్టపర్తి



సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న నేతలు

అతుకుల బొంత... రోజూ చింత అన్నట్లుగా సాగుతోంది కూటమి నేతల సమన్వయం. పైకి అంతా బాగుందంటూ చెబుతున్న నేతలే ఇప్పుడు తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ పంచాయితీ పెట్టారు. బీజేపీ, జనసేన నేతలతో పాటు ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూడా ఆవేదన వెళ్లగక్కడం చర్చనీయాంశంగా మారింది.

ప్రతి నియోజకవర్గంలోనూ కుమ్ములాటలు

జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో అనగాని సత్యప్రసాద్ సోమవారం తొలిసారి జిల్లాకు వచ్చారు. ఉదయం సాయి ఆరామం ఫంక్షన్‌లో హాలులో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, కందికుంట వెంకట ప్రసాద్, పల్లె సింధూరారెడ్డి, పరిటాల సునీతతో పాటు మూడు పార్టీల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు హాజరయ్యారు. అయితే ప్రతి నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్య కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. నేతలు ఒకరిపై మరొకరు పితూరీలు చెప్పుకొచ్చారు. తొలిసారి ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో జిల్లాకు వస్తే.. 'ప్రాధాన్యం' పంచాయితీ ఏందని సత్యప్రసాద్ తలపట్టుకుని కూర్చున్నారు.

తెగని ధర్మవరం పంచాయితీ..

ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ అన్నీ తానై వ్యవహరిస్తున్నారని పరిటాల శ్రీరామ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులను వద్దని చెప్పినా వినకుండా తీసుకొస్తున్నారని ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా తమ అధినేత రెడ్ మార్క్ వేసిన అధికారులను...ఇప్పటికీ అదే స్థానంలో కొనసాగించడం బాగోలేదని వాపోయారు. ఇక ప్రభుత్వంలో భాగంగా ఉన్నప్పటికీ తమకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని జనసేన నేత చిలకం మధుసూదన్‌రెడ్డి కూడా నిరసన గళం వినిపించారు. ఉద్యోగుల బదిలీల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని.. మంత్రి సత్యకుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఇన్‌చార్జ్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

> 'మమ్మల్ని పట్టించుకోవడం లేదు.. మేమంటే లెక్కేలేదు. మమ్మల్ని వేదికలపైకి పిలవడం లేదు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారమే ఇవ్వడం లేదు. కూటమిలో మేమూ ఉన్నామన్న స్పృహే వారికి లేదు.. ఉద్యోగుల బదిలీల్లోనూ మాకు ప్రాధాన్యం ఇవ్వలేదు.. మేమూ కూటమిలో భాగమనే విషయం గుర్తించండి'
> – సోమవారం పుట్టపర్తిలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎదుట బీజేపీ, జనసేన నేతల ఆవేదన ఇది.

పెనుకొండలో ఆరని అసమ్మతి సెగలు..

మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి వర్గీయుల మధ్య విభేదాల గురించి సమన్వయ కమిటీ సమావేశంలో పలువురు పెనుకొండ నేతలు ప్రస్తావించారు. అయితే పార్థసారథి చాలా సీనియర్ అని.. అన్నీ ఆయనకు తెలుసని మంత్రి సవిత సమాధానం ఇచ్చారు. పార్థసారథి కూడా వెంటనే కల్పించుకుని... మంత్రి సవిత మాటల్లో చెప్పడం వేరు.. క్షేత్రస్థాయిలో చేస్తున్న పనులు వేరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టారని బీకే పార్థసారథి ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మద్యం దుకాణాల విషయంలోనూ తమ వర్గానికి ప్రాధాన్యం దక్కలేదని పార్థసారథి వివరించారు.

వాపోయిన మిత్రపక్షాలు..

సమావేశంలో కదిరి, మడకశిర, పుట్టపర్తి నియోజకవర్గాల్లోనూ కూటమి పార్టీల మధ్య ప్రాధాన్యం పంచాయితీ నడిచింది. టీడీపీ నేతలు అన్నీ తామై వ్యవహరిస్తున్నారని.. తమ పార్టీ నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని జనసేన, బీజేపీ నేతలు ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందరి ఆవేదనలు విన్న తర్వాత.. ఏం చెప్పాలో తెలియని ఇన్‌చార్జ్ మంత్రి అనగాని...అయినాగానీ కలసికట్టుగా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.

క్లుప్తంగా

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశం



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ చేతన్

ప్రశాంతి నిలయం: 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ప్రజల నుంచి అందే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 193 అర్జీలు అందగా, వాటి పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపారు. అనంతరం కలెక్టర్ చేతన్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని అప్పుడే అర్జీలు రీఓపెన్ కావన్నారు. దినపత్రికల్లో వచ్చే వార్తలకు వెంటనే స్పందించి తగిన సమాధానం పంపించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్ఓ విజయసారథి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డ్వామా పీడీ విజయప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ తిపేంద్రనాయక్ తదితరుల పాల్గొన్నారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ధర్మవరం రూరల్: డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఓ కారు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ధర్మవరం మండలం చిగిచెర్ల సబ్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సోమవారం ఉదయం ధర్మవరం నుంచి అనంతపురానికి బయలుదేరిన ఇద్దరు యువకులు కారును అతి వేగంగా నడిపే క్రమంలో నియంత్రణ కోల్పోయారు. దీంతో అదుపు తప్పింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ఖాకీ.. అంటకాగి!

- అసాంఘిక శక్తులతో పోలీసుల దోస్తీ
- ఏళ్లుగా పాతుకుపోయి.. వసూళ్ల పర్వం
- ప్రక్షాళన ప్రారంభించిన ఉన్నతాధికారులు
- ఇద్దరిపై వేటు.. మరో ఆరుగురిపై వేలాడుతున్న కత్తి



హిందూపురం అర్బన్: ఒకప్పుడు హిందూపురం ప్రశాంతతకు మారు పేరు. కానీ ఇప్పుడు అరాచకాలు.. అత్యాచారాలు.. గంజాయి అమ్మకాలు .. మహిళలు, యువతులపై వేధింపులతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. కర్ణాటక సరిహద్దున ఉండటంతో ఇక్కడ నేరాలు.. అత్యాచారాలు.. అసాంఘిక కార్యకాలాపాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. పర్యవేక్షణ కరువు కావడం... పట్టించుకునే వారు లేకపోవడంతో ఇక్కడ నేరాలు చేయడం.. పక్కరాష్ట్రానికి జారుకోవడం నేరస్తులకు పరిపాటిగా మారింది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

హిందూపురం కొంతకాలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పట్టణంలోని శివారు ప్రాంతాలు ఇందుకు కేంద్ర బిందువులుగా మారాయి. ప్రధానంగా మోడల్ కాలనీ, వీవర్స్ కాలనీ, ముద్దిరెడ్డిపల్లి, దండు రోడ్డు, కొటిపి రోడ్డు తదితర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జోరుగా సాగాయి. ఇటీవల పోలీస్ ఉన్నతాధికారుల చర్యలతో కాస్త తగ్గుముఖం పట్టినా... కొందరు స్థానిక పోలీసులు వీరికి సహకారం అందిస్తూ వస్తున్నారు. అందువల్లే సాయంత్రం అయితే చాలు రైల్వే ట్రాక్ వెంట గంజాయి బ్యాచ్ పెట్రేగిపోతోంది. చివరకు ఆ దారి వెళ్లే వారిపైనా దాడులకు దిగుతోంది. వారి వద్ద ఉన్న సొమ్ములు గుంజుకుని జల్సా చేస్తోంది.

మట్కాకు మంగళం పాడలేరా?

మట్కా మహమ్మారి నియోజకవర్గాన్ని పట్టిపీడిస్తోంది. పట్టణంతో పాటు చిలమత్తూరు మండలంలో మట్కా జోరుగా సాగుతోంది. ఇప్పుడంతా సెల్‌ఫోన్, ల్యాప్‌ట్యాప్‌ల ద్వారా డబ్బు సేకరించడం.. వాటిని కంపెనీలకు పంపడం...చేస్తున్నారు. గతంలో మేళాపురానికి చెందిన ఓ వ్యక్తి మట్కాలో సంపాదించిన డబ్బుతో ఏకంగా సినిమాలు సైతం తీశారు. సదరు వ్యక్తిపై కన్నేసిన పోలీస్ ఉన్నతాధికారులు.. జిల్లా బహిష్కరణ చేయగా.. ఇప్పుడు కర్ణాటక నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు సమాచారం. చిలమత్తూరు మండలంలో ఆన్‌లైన్ మట్కా వేళ్లానుకుపోయింది. బయటకు పొక్కకుండా ఈ వ్యవహారం గుట్టుగా సాగుతోంది. ఫలితంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మట్కా ఆడించేది ఎవరు...? ఏ గ్రామంలో ఎక్కువగా సాగుతోంది...ఆడేది ఎవరు అన్న విషయాలన్నీ స్థానిక పోలీసులకు తెలిసినా మామూళ్లకు అలవాటుపడి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

మద్యం అక్రమ రవాణాకు సహకారం..

హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాలు కర్ణాటక సరిహద్దులో ఉంటాయి. దీంతో ఈజీ మనీకి అలవాటుపడిన కొందరు కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తీసుకువచ్చి నియోజకవర్గంలో విక్రయిస్తున్నారు. ఇందుకు పోలీసులూ తమవంతు సాయం అందిస్తున్నట్లు తెలుస్తోంది. మద్యం అక్రమ రవాణాచేసే వారితో చేతులు కలిపిన హిందూపురం, చిలమత్తూరు, లేపాక్షి స్టేషన్లకు చెందిన కొందరు పోలీసులు వారి నుంచి వారం, నెల మామూళ్లు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పంపకాల్లో తేడా రావడంతో ఒకరిపై ఒకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకోవడంతో కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇదే విషయం పోలీస్ ఉన్నతాధికారుల వరకు వెళ్లింది.

ఏళ్లుగా పాతుకుపోయి...

నియోజకవర్గంలోని పలు స్టేషన్‌లలో కొంతమంది కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు అక్కడక్కడే స్టేషన్లు మారుతూ కొన్నేళ్లుగా తిష్ట వేశారు. తమకు ముడుపులిస్తే చాలు ఏమైనా చేసుకోవచ్చన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అందువల్లే పోలీసులంటే నేరస్తులకు చులకన భావం ఏర్పడింది. ఇదే అత్యాచార ఘటనకు సైతం కారణమైంది. ఎస్పీ వి. రత్న, డీఎస్పీ మహేష్ వచ్చిన తర్వాత ఇక్కడ ప్రక్షాళన మొదలైంది. ఇప్పటికే హిందూపురంలో ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు పడగా...విచారణ మరింత లోతుగా సాగుతోంది. ఈక్రమంలో మరికొందరిపై వేటు పడే అవకాశం కనిపిస్తోంది.

పాతనేరస్తులకు సహకారం..

పట్టణంలో ఎక్కడ దొంగతనం జరిగినా.. ఆ సమాచారం పోలీసులకు క్షణాల్లో తెలిసిపోతుంది. ఎవరు చేశారన్న విషయంపైనా క్లారిటీ ఉంటుంది. కానీ చర్యలకు మాత్రం ఉపక్రమించరు. పైగా లోలోన వారికి సాయం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల చిలమత్తూరు మండలంలో అత్యాచారానికి పాల్పడిన పాత నేరస్తులు పట్టుబడటం... వారు ఇచ్చిన సమాచారంతో ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు పడటం తెలిసిందే. అయితే తీగ లాగితే డొంక కదిలినట్లు... ఇప్పుడు మరికొంత మందిపై కూడా పోలీసు ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో మరో ఆరుగురిపై వేటు పడే అవకాశం కనిపిస్తోంది.

బాలయ్య దారి... అడ్డదారి



ఎమ్మెల్యే బాలకృష్ణ ఇంటి వద్ద నుంచి టూర్‌కు బయలుదేరుతున్న కౌన్సిలర్లు

- మున్సిపల్ చైర్మన్ గిరి కోసం కుయుక్తులు
- ప్రలోభాలతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లకు గాలం
- రెండురోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయించే పన్నాగం
- ఈ లోపు కౌన్సిలర్లతో టూర్ ప్రోగ్రాం

హిందూపురం: స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ తన రూటే సపరేట్ అనే ధోరణిని ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో హిందూపురం మున్సిపాలిటీ చైర్మన్ గిరి దక్కించుకునేందుకు కుట్రలకు తెరలేపారు. ప్రలోభాలతో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లకు గాలం వేసి టీడీపీ వైపు లాగడమే కాక రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేసేలా పావులు కదుపుతున్నారు.

బలం లేకున్నా.. బలగం కోసం..

స్థానిక మున్సిపాలిటీలో 30 మంది వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, ఆరుగురు టీడీపీ, ఒకరు బీజేపీ, మరొకరు ఎంఐఎం కౌన్సిలర్లు ఉన్నారు. ఈ క్రమంలో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని జనరల్‌కు రిజర్వ్ చేయగా, అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకుని బీసీలకు ప్రాధాన్యతనిస్తూ బోయ ఇంద్రజకు చైర్మన్ స్థానాన్ని కట్టబెట్టారు. స్థానిక సంస్థల్లో తమకు బలం లేకపోయినా... కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బలగం ప్రదర్శించుకునేందుకు టీడీపీ నాయకులు కుట్రలకు తెరలేపారు. ఈ క్రమంలో మున్సిపల్ చైర్మన్ స్థానంపై కన్నేసి చైర్‌పర్సన్ ఇంద్రజతో పాటు 12 మంది వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురి చేసి టీడీపీ వైపు లాగారు. తనకు నచ్చిన డీఈ రమేష్‌ను చైర్మన్ స్థానంలో కూర్చోబెట్టేందుకు ఇంద్రజతో రాజీనామా చేయించేలా రాజకీయాలు నడిపారు. గతంలో టీడీపీ వైపు వెళ్లిన నలుగురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు గత నెల తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. అయినా వారిని బెదిరించి, తిరిగి టీడీపీలోకి లాగారు. ఈ ప్రక్రియ మొత్తం బాలయ్య కనుసన్నల్లోనే జరిగిందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల్లో చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసేలా అధికారులపై ఒత్తిళ్లు తీసుకెళ్లిన టీడీపీ పెద్దలు... ఈ లోపు కౌన్సిలర్లు చేజారి పోకుండా ఉండేందుకు వారి కుటుంబసభ్యులతో కలసి సోమవారం టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.

రాజకీయ కక్ష.. దళితులకు శిక్ష

- మక్కినవారిపల్లిలో అర్హులకు పింఛన్ కట్
- మూడు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం
- ఏళ్లుగా తీసుకుంటున్న పింఛన్ రాక వృద్ధుల అగచాట్లు



పింఛన్ సొమ్ము తీసేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్న దళితులు

రామగిరి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరగానే టీడీపీ నేతలు అరాచకాలకు దిగారు. అధికార దర్పంతో అమాయకులను వేధిస్తున్నారు. ముఖ్యంగా పింఛన్ల విషయంలో దారుణంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ కక్షతో అర్హులకూ పింఛన్లు అందకుండా చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ సానుభూతిపరుడని తెలిస్తే చాలు పింఛన్ జాబితా నుంచి పేర్లు గల్లంతయ్యేలా కుట్రలు చేస్తున్నారు. ఈ ఘటనలు పరిటాల సునీత ప్రాతినిధ్యం వహిస్తున్న రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అందునా ఆమె సొంత మండలం రామగిరిలో మరీ ఎక్కువగా ఉన్నాయి.

ఊళ్లో లేరంటూ ఫిర్యాదు చేసి...

మండలంలోని మక్కినవారిపల్లి గ్రామానికి చెందిన హరిజన ఓబులేష్ (దివ్యాంగుడు), హరిజన వెంకటేష్ (దివ్యాంగుడు), హరిజన గంగన్న, హరిజన శ్రీనివాసులు, హరిజన ముత్యాలప్ప తదితరులు ఏళ్లుగా సామాజిక భద్రత పింఛన్లు తీసుకుంటున్నారు. వీరు వైఎస్సార్ సీపీ సానుభూతిపరులు కావడంతో గ్రామంలోని టీడీపీ నేతలు దళితులపై కక్ష గట్టారు. వీరంతా ఊళ్లో లేరంటూ అధికారులకు లేఖలు రాసి పింఛన్ జాబితా నుంచి వీళ్ల పేర్లు గల్లంతు చేశారు. దీంతో మూడు నెలలుగా పింఛన్ అందక బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాము ఏళ్లుగా పింఛన్ తీసుకుంటున్నామని, ఊరి విడిచి వెళ్లే పరిస్థితి కూడా తమకు లేదని అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో బాధితులు చివరకు కలెక్టరేట్‌లో జరిగే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లోనూ పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. టీడీపీ నాయకులే రాజకీయ కక్షతో తమ పింఛన్ తొలగించారని బాధితులు వాపోతున్నారు. తమలాగే మండలంలో వందలాది మంది పింఛన్‌కు దూరమయ్యారని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అర్హులమైన తమకు పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

కావలెను
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్: ఫీల్డ్ వర్క్-ఆటోమొబైల్స్ / కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ / ఫైనాన్స్ / FMCG రంగాలలో సేల్స్ / మార్కెటింగ్ / కలెక్షన్స్‌లో కనీసం 3 సం॥ల అనుభవం కలిగి ఉండవలెను. జీతం: రూ.25,000/-ల నుండి రూ.40,000/- వరకు
ప్రాంతాలు: అనంతపురం, కళ్యాణదుర్గం, పెనుగొండ, హిందూపూర్, తాడిపత్రి
సేల్స్ మేనేజర్: పై రంగాలలో కనీసం 15 సం॥ల అనుభవం కలిగి మరియు టీమ్‌ను హ్యాండిల్ చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉండవలెను. జీతం: రూ.45,000/-ల నుండి
ఇంటర్వ్యూ తేది: 09-11-2024 ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
మేరు ఆటోమొబైల్స్ ప్రై.లిమిటెడ్
సోములదొడ్డి గ్రామం, అనంతపురం. ఫోన్: 9849791770

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

GNM (నర్సింగ్) అడ్మిషన్స్
■ ఇంటర్ ఏనీ గ్రూప్ పాస్ స్టూడెంట్స్ కి GNM నందు గవర్నమెంట్ సీట్స్ కలవు. ఫ్రీ ఎడ్యుకేషన్+ ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర : జి.మురళి, 9030661651, అనంతపురము. [A-1391]

B.Sc. (నర్సింగ్) అడ్మిషన్స్
■ AP EAPCET తో సంబంధం లేకుండా B.Sc. (నర్సింగ్)కి Management సీట్స్ కలవు. అర్హత: ఇంటర్ Bi.P.C లేదా ఒకేషనల్ with బ్రిడ్జి కోర్స్ పాస్. Cont: G.MURALI, 9030661651, అనంతపురము. [A-1395]

REAL ESTATE

PLOT FOR SALE
■ అనంతపురం, SKU రోడ్, "శిల్పా లేపాక్షి వెంచర్" నందు మంచి వాస్తు, ఉత్తరం ఫేస్, 33x53 కొలతలు గల, 4 సెంట్లు ప్లాటు అమ్మకమునకు కలదు. సెల్: 9494422771. [A-762470]

SERVICES

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647. [V-6593]

PRODUCT
■ Wall Berry Company యొక్క Block fix, Tile adasives 3 stages eco, Raw, Rich fix మరియు Water proofing, Heat proof materials whole sale rates కే లభించును. Mob: 9010114145. [A-3524]

WANTED
■ మా కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ పురుషులు కావలెను. Qualification: కంప్యూటర్ నాలెడ్జ్, EXP. కలిగి, 40 సం॥లోపు ఏజ్ కలవారు మాత్రమే. జీతం: 8-9 వేలు. # కమలానగర్, ATP. 9493181828. [A-1392]
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M-1253905]
■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్ జీ18k Ph: 9912011899, 9912011499 [SCA-24000548]
■ JOB VACANCY: Work from Home, J.K.Enterprises, Age: 18 to 45 yrs, 10th to Any Degree, Sal: 18000/- to 25000/- ✆ 7483604868. [T-789024]
■ న్యూస్ ఛానెల్ నందు అనుభవం ఉన్నవారు పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మరియు అన్ని నియోజకవర్గాల వారీగా రిపోర్టర్స్, కెమెరామెన్, యాంకర్స్, యాడ్స్ మేనేజర్ కావలెను. A.P. ఇంచార్జ్, సెల్ : 9676842307. [A-1396]
■ ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ కొరకు పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ మేనేజర్స్ స్త్రీలు / పురుషులు కావలెను. కనీసం 2 సం॥ అనుభవం కలిగిన, డిగ్రీ ఉత్తీర్ణులైన, 25 సం॥ పైబడిన వారికి చక్కటి అవకాశం కలదు. వెంటనే సంప్రదించండి. సెల్ : 9398279569. [A-762472]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
అద్దెకు
అమ్మకం
ఫర్నిచర్స్
ఆటోమొబైల్
కంప్యూటర్స్
సర్వీసెస్
కావలెను
4 లైన్లు రూ 270/-
అదనపు లైను రూ 60/-
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

వ్యక్తి ప్రాణాలు హరించిన కల్లు!



మృతుడు రమేష్

చిలమత్తూరు: అతిగా కల్లు సేవించి ఓ వ్యక్తి మృతి చెందాడు. చిలమత్తూరు ఎస్ఐ మునీర్ అహమ్మద్ తెలిపిన మేరకు... కర్ణాటకలోని గుడిబండకు చెందిన రమేష్ (45) చిలమత్తూరు మండలం వీరాపురం సమీపంలో సోమవారం మృతదేహమై కనిపించాడు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మద్యానికి అలవాటు పడిన రమేష్... అతిగా మద్యం, ఆపై కల్లు సేవించి మృతి చెంది ఉంటాడని బంధువులు తెలపడంతో మృతదేహాన్ని వారికి అప్పగించారు. కాగా, మృతుడి నోటి వెంట నురుగ వస్తుండడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కల్తీ కల్లు తాగడం వల్లనే మృతి చెంది ఉంటాడనే చర్చ జోరుగా సాగుతోంది.

ఆలయాల్లో చోరీ

ధర్మవరం రూరల్: మండలంలోని గొట్లూరు గ్రామంలో వెలసిన మహంకాళమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన మేరకు... గొట్లూరు నుంచి మలకాపురం వెళ్లే దారిలో మహంకాళమ్మ, పెద్దమ్మ ఆలయాలు పక్కపక్కనే ఉన్నాయి. ఈ ఆలయాల్లోకి ఆదివారం అర్ధరాత్రి దుండగులు ప్రవేశించి 10 గ్రాముల బంగారం, హుండీలోని రూ.80వేల వరకు భక్తుల కానుకలను అపహరించారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బందితో కలసి అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఓటు గుర్తింపునకు ప్రత్యేక యాప్

గుంతకల్లు: త్వరలో జరిగే రైల్వే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే కార్మికులు తమ ఓటు హక్కు ఎక్కడుందో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వేర్ ఇజ్ మై ఓట్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఏడీఆర్ఎం సుధాకర్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో సీనియర్ డీపీఓ జయశంకర్ చౌహాన్‌తో కలసి యాప్‌ను ఆయన విడుదల చేసి, మాట్లాడారు. ఇండియన్ రైల్వేలో తొలిసారిగా వేర్ ఇజ్ మై ఓట్ అనే యాప్ సృష్టించడం గుంతకల్లు డివిజన్‌కే దక్కిందన్నారు. యాప్‌ను రైల్వే ఉద్యోగి సంపత్ రూపొందించారన్నారు. సెల్‌ఫోన్‌లో వేర్ ఇజ్ మై ఓట్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని అందులో పీఎఫ్ నంబర్ ఎంటర్ చేస్తే ఓటర్ ఐడీ నంబర్‌తో పాటు మీరు ఏ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలనే వివరాలు తెలుస్తాయన్నారు. యాప్ రూపకర్త సంపత్‌ను ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు అభినందించారు.

కలెక్టరేట్‌లో కత్తి కలకలం



కత్తితో కలెక్టరేట్‌కు వచ్చిన ప్రేమలతను విచారిస్తున్న పోలీసులు

ప్రశాంతి నిలయం: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తన సమస్యను విన్నవించుకోవడానికి వచ్చిన ఓ మహిళ కత్తిని తీసుకురావడం కలకలం రేపింది. వివరాలలోకి వెళితే.. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం (పీటీఎం) మండల కేంద్రానికి చెందిన ప్రేమలతకు 1992లో తనకల్లు మండలం బొంతలపల్లి వద్ద 1.07 ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా ఇచ్చారు. అప్పటి నుంచి రెవెన్యూ రికార్డులలో ఆమె పేరే ఉంది. ఈ భూమి వివరాలను ఆన్‌లైన్ చేసి.. ఈ-పాస్ పుస్తకం మంజూరు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకుంది. అయినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద పోలీసులు ఆమెను తనిఖీ చేయడంతో తనతో పాటు తెచ్చిన సంచిలో కత్తి బయటపడింది. దీంతో అదుపులోకి తీసుకుని విచారించారు. తనకు కొందరితో భూతగాదా ఉందని, ఆత్మరక్షణ కోసం కత్తి తీసుకువచ్చానని వివరించింది. వెంటనే పోలీసులు ఆమె ఫిర్యాదును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం వదిలిపెట్టారు.

పంచాయతీ కార్యదర్శి మృతి



రాజశేఖరరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, అధికారులు

ఎన్‌పీకుంట: మండలంలోని పెడబల్లి సచివాలయం పరిధిలో ఉన్న బలిజపల్లి పంచాయతీ కార్యదర్శి మాలే రాజశేఖరరెడ్డి(40) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. బంధువులు తెలిపిన మేరకు... గతంలో కొండమనాయుని పాల్యం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రాజశేఖరరెడ్డిని ఆయన ప్రమేయం లేకుండానే ఎన్‌పీ కుంట మండలం బలిజపల్లికి బదిలీ చేశారు. ఈ క్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న తాను పొందుతున్న వైద్య సేవలను వివరిస్తూ తనను బదిలీ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కలెక్టర్‌ను రాజశేఖరరెడ్డి అభ్యర్థించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో తీవ్ర మనో వేదనకు లోనైన ఆయన ఆరోగ్యం విషమించడంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ అంజినప్ప, ఈఓఆర్డీ మాధవరెడ్డి, టైపిస్ట్ జకావుల్లా తదితరులు రాజశేఖరరెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ.25వేల నగదును అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్అలీ, హరీష్, రమేష్, రెడ్డిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా.. పలువురికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న బొలెరో వాహనం

ములకలచెరువు: బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో పలువురు గాయపడ్డారు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లికి చెందిన పలువురు బొలెరో వాహనంలో ఆదివారం తమిళనాడులోని అరుణాచలం వెళ్లారు. సోమవారం దర్శనం ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా ములకలచెరువు సమీపంలోని బైపాస్‌లోకి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఎల్లమ్మ, గాయత్రి, ఈశ్వరమ్మ, యల్లప్ప, తరుణ్, అనిల్, శ్రావణి, రజితకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు ములకలచెరువు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

పోక్సో కేసు నమోదు

పెనుకొండ రూరల్: మండలంలోని దుద్దేబండ కు చెందిన ఎరికల విజయ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ మేరకు కియా ఎస్ఐ రాజేష్ తెలిపారు. కొంత కాలంగా విజయ్ తన కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

'పోలీసు స్పందన'కు 36 వినతులు



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రత్న

పుట్టపర్తి టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (స్పందన)కు వివిధ సమస్యలపై 36 వినతులు అందాయి. ఎస్పీ రత్న స్వయంగా వినతులు స్వీకరించి, అర్జీదారులతో మాట్లాడారు. సమస్య తీవ్రత తెలుసుకుని చట్టపరిధిలో ఉన్న వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథరెడ్డి, ఎస్బీ సీఐ బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య



చైత్ర (ఫైల్)

అమరాపురం: మండలంలోని హేమావతి గ్రామానికి చెందిన వివాహిత చైత్ర (23) ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... భర్త ప్రేమ్‌కుమార్‌తో కలసి ఉమ్మడి కుటుంబంలో నివాసముంటున్న చైత్ర ఇటీవల వేరు కాపురం కావాలంటూ భర్తతో గొడవ పడుతూ ఉంది. పలుమార్లు భర్త నచ్చచెప్పినా ఆమెలో మార్పు రాలేదు. భర్త వేరు కాపురానికి అంగీకరించకపోవడంతో మనస్తాపానికి గురైన ఆమె సోమవారం రాత్రి ఇంటి వారపాకలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి లలితమ్మ ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్ఓ మధు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గోరంట్ల శాఖ, శ్రీ సత్యసాయి జిల్లా

A/C No. 37370434704 (ABAL)

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
అనుబంధం చట్టం IV క్రింద- నిబంధన 8(1) మరియు (2)

క్రింది సంతకందారుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోరంట్ల శాఖ, శ్రీ సత్యసాయి జిల్లాకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 3తో చదువుకొనేలా సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రస్తులగు **తలారి సుబ్బరాయుడు, తండ్రి: టి. బాల సుబ్బరాయుడు, డోర్.నెం.4-184, పోలీస్ స్టేషన్ వెనుక, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా, సహ-ఋణగ్రహీత: శ్రీమతి తలారి వరలక్ష్మి, భర్త: తలారి సుబ్బరాయుడు, డోర్.నెం.4-184, పోలీస్ స్టేషన్ వెనుక, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా,** వారికి తేదీ. **06/06/2024** నాటి డిమాండు నోటీసులో వివరించిన బకాయిలు మొత్తం తేది. **06/06/2024** నాటికి రూ॥**21,16,369.58** (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పదహారు వేల మూడు వందల అరవై తొమ్మిది మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) తిరిగి చెల్లించవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. మీరు **07/06/2024** నుంచి గల భవిష్య వడ్డీ మొత్తాన్ని మరియు సంభవించే ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥గు వాటిని కూడా సదరు నోటీసు ఇచ్చిన తేది నుంచి గల 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా తెలియజేయడమైనది.

ఋణగ్రస్తుడు/గ్యారంటారు తేది.**29.07.2024** తేదీన ఎబిఎల్ అకౌంట్ నెం.**3737043704**కు రూ॥**30,000/-**, రూ॥**30,000/-**, రూ॥**1,62,200/-**, **30.07.2024**వ తేదీన రూ॥**30,000/-**, రూ॥**30,000/-**, **31.07.2024**వతేదీన రూ॥**8,900**, **23.09.2024**వ తేదీన రూ॥**1,00,000/-**, **17.10.2024**వ తేదీన**1,15,000/-** చెల్లించడము జరిగినది, కాని డిమాండు నోటీసు నందు తెల్పిన మొత్తము బకాయి చెల్లించలేదు. అందువల్ల క్రింది సంతకందారుడు దిగువ వివరించిన ఆస్తిని, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు ఆస్తిని తేది.**30.10.2024**న నిర్ణయాత్మక స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రస్తుడు/గ్యారంటారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం జరుపరాదని, ఒకవేళ ఎవ్వరైన సదరు ఆస్తి తో వ్యవహారం జరిపినచో **భారతీయ స్టేట్ బ్యాంక్, గోరంట్ల శాఖ, శ్రీ సత్య సాయి జిల్లా** వారి **బకాయి మొత్తం తేది.30.10.2024 నాటికి రూ॥ 16,96,029.33 (అక్షరాల పదహారు లక్షల తొంభై ఆరు వేల ఇరవై తొమ్మిది మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే)** మరియు ఒప్పంద రేటు ప్రకారం గల భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥ వాటిపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా ఋణగ్రస్తుడు/ గ్యారంటార్లు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

అనంతపురము ఆర్.డి, చిలమత్తూరు ఎస్.ఆర్.డి, గోరంట్ల గ్రామ పంచాయితి పొలము, గోరంట్ల గ్రామ పంచాయితి, పాత డోర్.నెం.1/175 మరియు కొత్త డోర్.నెం.1/583, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా. ఈ ఆస్తి శ్రీ తలారి సుబ్బరాయుడు, తండ్రి: టి. బాల సుబ్బరాయుడు కు చెందినది. డాక్యుమెంట్ నెం.277/2002, తేది.28.03.2002

బాబు	సర్వే నెం.	ఎని
ప్రభుత్వ భూమి	226-1ఎఫ్	1.79 పైకి

కొలతలు: తూర్పు-పడమర: 30 అడుగులు లేదా 9.144 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:33 అడుగులు లేదా 10.054 మీటర్లు.
ఐటమ్ నెం.1 కొలతలు: తూర్పు-పడమర: 11 1/2 అడుగులు లేదా 3.507 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:16 అడుగులు లేదా 4.880 మీటర్లు.మొత్తము విస్తీర్ణము:184 చ॥అ॥లు.
ఐటమ్ నెం.2 కొలతలు: తూర్పు-పడమర: 30 అడుగులు లేదా 9.144 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:11 అడుగులు లేదా 3.355 మీటర్లు. కొలతలు:330 చ॥అ॥లు.
ఐటమ్ నెం.2 డోర్.నెం.1/585 (పాత డోర్.నెం.1/175)
ఇంటి కొలతలు: తూర్పు-పడమర: 32 అడుగులు లేదా 9.760 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:10 1/2 అడుగులు లేదా 3.200 మీటర్లు. మొత్తము విస్తీర్ణము: 37 1/3 చ॥అ॥లు.
ఆర్.సి.సి కొలతలు: తూర్పు-పడమర: 14 అడుగులు లేదా 4.27 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:10 1/2 అడుగులు లేదా 3.202 మీటర్లు. మొత్తము విస్తీర్ణము:147 చ॥అ॥లు.
రేకులు మరియు నల్ల బండలు కప్పిన ఇంటి కొలతలు:
తూర్పు-పడమర: 11 1/2 అడుగులు లేదా 3.507 మీటర్లు.
ఉత్తరము-దక్షిణము:10 1/2 అడుగులు లేదా 3.202 మీటర్లు. మొత్తము విస్తీర్ణము:120.75 చ॥అ॥లు.
దీనికి హద్దులు: తూర్పు: వి. వెంకటరమణప్ప ఇంటి తరువాత సందు దోవ, పడమర: పంచాయితి రోడ్డు, ఉత్తరము: వరలక్ష్మమ్మ కు చెందిన ఇల్లు, దక్షిణము: హిందూపురము-కదిరి మెయిన్ రోడ్డు, మొత్తము విస్తీర్ణము: 147 1/3 చ॥గ॥లు
ఐటమ్ నెం.2
అనంతపురము ఆర్.డి, చిలమత్తూరు ఎస్.ఆర్.డి, గోరంట్ల గ్రామ పంచాయితి పొలము, గోరంట్ల గ్రామ పంచాయితి, 1వ వార్డు నివాస ఏరియా, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా.
ఈ ఆస్తి శ్రీ తలారి వరలక్ష్మి, భర్త: టి. సుబ్బరాయుడు కు చెందినది.
రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.396/1999, తేది.16.04.1999.

బాబు	సర్వే నెం.	ఎని
ప్రభుత్వ డై	226-1పైక్	3.56 సెంట్లు పైకి

కొలతలు: తూర్పు-పడమర:33.3 అడుగులు లేదా 10.06 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:11.6 అడుగులు లేదా 3.56 మీటర్లు.
హద్దులు: తూర్పు: సందు, పడమర: రోడ్డు, ఉత్తరము: గంగిశెట్టి ఇల్లు, దక్షిణము: వెంకటేష్‌కు చెందిన ఇల్లు.
గమనిక: ఇంతకు ముందు ఇవ్వబడిన స్వాధీనత ప్రకటన (13-4) ఉపసంహరించుకోబడినది.

తేది: 30.10.2024 సం/- అధీకృత అధికారి,
స్థలము: గోరంట్ల శాఖ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.